andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
నిజామాబాద్ జిల్లా వార్తలు
5
బుధవారం 8 మే 2024



- ఆర్మూర్, నిజామాబాద్ రోడ్ షోలలో పాల్గొననున్న సీఎం
- భారీ ఏర్పాట్లు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు
- 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు

# నేడు సీఎం రేవంత్‌రెడ్డి రాక

నిజామాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం జిల్లాకు రానున్నారు. పార్లమెంట్ పరిధిలో ఆర్మూర్, నిజామాబాద్‌లో జరిగే రోడ్‌షోలో ఆయన పాల్గొననున్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసేందుకు ఆయన జిల్లాకు వస్తుండటంతో పార్టీ నేతలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే నిజామాబాద్, కోరుట్లలో ఎన్నికల ప్రచారంలో రెండు దఫాలు పాల్గొన్న సీఎం మూడోసారి ప్రచారానికి వస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి సమయం దగ్గర పడుతుండటంతో రెండు ప్రధాన నియోజకవర్గాలపై దృష్టి పెట్టి ఈ రోడ్‌షోలలో పాల్గొననున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా ఆర్మూర్‌కు సాయంత్రం 5గంటలకు చేరుకుంటారు. ఆర్మూర్‌లోని పాత బస్టాండ్ నుంచి గోల్‌బంగ్లా మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు జరిగే రోడ్‌షోలో సీఎం పాల్గొంటారు. అంబేద్కర్ చౌక్ వద్ద జరిగే సభలో మాట్లాడిన అనంతరం అక్కడి నుంచి రోడ్ మార్గాన నిజామాబాద్‌కు చేరుకుంటారు. నగరంలోని గోల్ హనుమాన్ నుంచి ఆర్యసమాజ్, పెద్దబజార్, ఆజామ్ రోడ్ మీదుగా నెహ్రూపార్క్ వరకు చేరుకుంటారు. అక్కడ 8గంటలకు జరిగే సభలో పాల్గొంటారు.

### పార్టీ శ్రేణుల భారీ ఏర్పాట్లు

సీఎం రేవంత్‌రెడ్డి మూడోదఫా పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి జిల్లాకు వస్తుండటంతో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్మూర్‌లో జరిగే రోడ్‌షోకు ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలకు చెందిన నేతలు, క్యాడర్ హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్, బోధన్ నుంచి ఎక్కువ మొత్తంలో క్యాడర్ హాజరయ్యే విధంగా ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ముందస్తుగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ రోడ్‌షోలో సీఎంతో పాటు పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, కాసుల బాల్‌రాజు, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అరికెల నర్సారెడ్డి, రాజేశ్వర్, పార్టీ నేతలు గడుగు గంగాధర్, నగేష్‌రెడ్డి, కేశవేణుతో పాటు ఇతర నేతలు హాజరుకానున్నారు. సీఎం మూడోదఫా రానుండటం, ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారడంతో ఆర్మూర్, నిజామాబాద్‌లో భారీ ఎత్తున క్యాడర్ హాజరయ్యే విధంగా ఈ ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు కూడా రెండు చోట్ల భారీ ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఈ బందోబస్తుకు 300 మంది పోలీసులను వినియోగిస్తున్నారు. హెలికాప్టర్ ద్వారా ఆర్మూర్‌కు చేరుకొనే సీఎం రోడ్ మార్గం ద్వారా నిజామాబాద్‌కు వచ్చిన తర్వాత రోడ్‌షోలో పాల్గొని తిరిగి హైదరాబాద్‌కు రోడ్ మార్గంలో వెళ్లనుండటంతో ఈ భద్రత కొనసాగిస్తున్నారు.



# రాజకీయ దూకుడు

## ఎన్నికల ప్రచారానికి నాలుగు రోజులే గడువు

- సమీపిస్తున్న ఎన్నికల పోలింగ్
- ప్రచారంతో హోరెత్తిస్తున్న అభ్యర్థులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న పార్టీ నేతలు
- పోటాపోటీగా పార్టీ శ్రేణుల ప్రచారాలు
- ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు

నిజామాబాద్, మే 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎన్నికల పోలింగ్‌కు గడువు సమీపిస్తున్నా కొద్ది ప్రధాన పార్టీలు ప్రచారంలో మరింత దూకుడును పెంచాయి. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండటంతో అభ్యర్థులు ఎండలను సైతం లెక్కచేయకుండా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో పర్యటిస్తున్నారు. ఓటర్ల మద్దతును కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో కలిసి పోటాపోటీ ప్రచారం నిర్వహిస్తున్నారు. వారికి మద్దతుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ నేతలు, ఇన్‌చార్జిలు ఇతర మండలాలు, నియోజకవర్గాల్లో కొనసాగిస్తున్నారు. సమయం దగ్గర పడుతుండటంతో పోలింగ్ బూత్‌లెవల్ ప్రచారాలపై నజర్ పెట్టారు. ముఖ్యమైన కార్యకర్తలను రంగంలోకి దించి పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లను ప్రతిరోజూ కలిసే విధంగా చూస్తున్నారు. పలు సంఘాలను కలవడంతో పాటు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొంటూ చివరి ప్రయత్నాలను చేస్తున్నారు. ఎన్నికల సర్వే ఏజెంట్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఫోకస్ పెడుతున్నారు.

### ముగ్గురు అభ్యర్థులు సీనియర్లే

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున టి.జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ తరఫున బాజిరెడ్డి గోవర్ధన్, బీజేపీ తరఫున సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌లు పోటీ చేస్తున్నారు. ముగ్గురు సీనియర్లే కావడం రాజకీయాల్లో అనుభవం ఉండటంతో ఎవరికి వారే పూర్తిస్థాయిలో ప్రచారానికి వెచ్చిస్తున్నారు. భారీ బహిరంగ సభలను విజయవంతం చేస్తూనే తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడటం ఈ నెల 13న పోలింగ్ జరగనుండటంతో మరింత ఫోకస్ పెట్టి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండటంతో ఎక్కువ మొత్తంలో సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఈనెల 11న సాయంత్రం 5గంటల వరకే ప్రచారం చేసుకునేందుకు అనుమతులు ఉండటంతో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ ఈ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 800లకు పైగా గ్రామాలు ఉండటంతో పార్లమెంట్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ చుట్టి వస్తున్నారు.

### పోలింగ్ బూత్‌లపై నజర్

మండల, నియోజకవర్గ ప్రచారాలకు పరిమితమైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ప్రస్తుతం పోలింగ్ బూత్‌లపై ఎక్కువగా నజర్ పెట్టారు. ఆ బూత్‌ల పరిధిలోని ఓటర్ల లిస్టు ఆధారంగా ముఖ్యమైన కార్యకర్తలను నేతలను ఇన్‌చార్జిలుగా నియమించి పూర్తిస్థాయిలో ప్రచారాలను కొనసాగిస్తున్నారు. సీనియర్ నేతలను రంగంలోకి దించి సమన్వయ పరుస్తూ పూర్తిస్థాయిలో ప్రచారానికి కేటాయిస్తున్నారు. భారాన్ని ఎమ్మెల్యేపైనే పెడుతూ ప్రచారాలను కొనసాగిస్తున్నారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకం కావడం ఎమ్మెల్యేలకు కూడా తమ నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ మొత్తంలో ఓట్లు తీసుకురావడం ప్రధానం కావడంతో వారు కూడా గత కొన్ని రోజులుగా పూర్తిస్థాయిలో తమ పార్టీ అభ్యర్థుల కోసం ప్రయత్నాలను చేస్తున్నారు. వీరితో పాటు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు కూడా పూర్తిస్థాయిలో సమయాన్ని ఇస్తూ ప్రచారాలను చేస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఎక్కువ మొత్తంలో అభ్యర్థులు ఖర్చు పెడుతున్నారు. ప్రచారానికి నాలుగు రోజులే సమయం ఉండటంతో ఆలోపే అన్ని పూర్తి చేసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు.



టోల్‌ప్లాజా వద్ద పకోడి తింటున్న కేసీఆర్, బాజిరెడ్డి

## పకోడి తిని.. ఛాయ్ తాగి..

- ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద కార్యకర్తలతో ముచ్చటించిన కేసీఆర్

ఇందల్వాయి, మే 7: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నిజామాబాద్ నుంచి కామారెడ్డి వెళ్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గమధ్యలో ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద ఉన్న హోటల్ ముందు పకోడి చేయించుకొని తిన్నారు. అనంతరం ఛాయ్ తాగుతూ ప్రతీ కార్యకర్తతో ఫొటోలు దిగారు. చిన్న పిల్లలను దగ్గరికి తీసుకొని వారితో ముచ్చటించారు. పిల్లలను తాను ఎవరో తెలుసా అని అడిగారు. పదేళ్ల బాలుడిని తన వయస్సు ఎంత ఉంటుందని కేసీఆర్ ప్రశ్నించడంతో.. ఆ బాలుడు 35 ఏళ్లు అని చెప్పడంతో అక్కడున్న వారంతా నవ్వుకున్నారు. 40 నిమిషాల పాటు టోల్‌ప్లాజా వద్ద ఆగడంతో కేసీఆర్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కేసీఆర్ వెంట బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి త దిత రులు ఉన్నారు.





హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు

మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

## ముగిసిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్

నిజామాబాద్ అర్బన్, మే 7: నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు నేతృత్వంలో వరుసగా రెండో రోజు సాధారణ పరిశీలకులు ఎలీస్ వజ్ హర్ సమక్షంలో అదనపు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్ల రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి తరపున ప్రతినిధులు హాజరయ్యారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ల రెండవ ర్యాండమైజేషన్ సోమవారం పూర్తి కాగా కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో కమీషనింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన ఈవీఎంల స్థానంలో అదనంగా కేటాయించబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు మంగళవారం రెండవ విడత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో బీయులు 4, సీయులు 27, వీవీప్యాట్లు 4 అదనంగా కేటాయించగా, జగిత్యాల సెగ్మెంట్ పరిధిలో బీయులు 4, సీయులు 22, వీవీప్యాట్లు 4 అదనంగా కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ అదనపు సీయులు సెక్టోరియల్ అధికారుల వద్ద రిజర్వులో ఉంచడం జరుగుతుందని పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తితే నిమిషాల వ్యవధిలోనే సెక్టోరియల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు చేరుకొని తమ వద్ద రిజర్వులో ఉండే సీయులను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్, సాత్విక్, సంతోష్ పాల్గొన్నారు.



- జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

## మూడో సారి మోదీ ప్రభుత్వం రావాలి

- బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

జక్రాన్‌పల్లి, మే7: పదేళ్లలో ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని మరింత అభివృద్ధి జరగాలంటే మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం రావాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. మంగళవారం జక్రాన్‌పల్లిలో మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించి తీరుతామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టు భూములను స్వాధీనం చేసుకొని కేంద్రానికి అప్పగించలేదని అన్నారు. రైతులకు నష్టపరిహారం విషం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతో మాట్లాడకుండా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మళ్లీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం..

బోధన్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, హ్యాట్రిక్ ప్రధానిగా మోదీ మళ్లీ అధికారంలోకి రాబోతున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బోధన్‌లో దొంగపాస్‌పోర్టుల తయారీ, రోహింగ్యాలకు అడ్డాగా మారుతుందని, బోధన్ మినీ పాకిస్థాన్‌గా మారుతుందని ఆరోపించారు. ఎన్నికల ఫలితాల తర్వాత భర్తకు ఒకే భార్య ఉంటుందని, ఇది ఎవరికీ అతీతం కాదని, అన్ని వర్గాల మహిళల సంక్షేమం కోసమే ప్రధాని యూనిఫామ్, సివిల్ కోడ్‌ను త్వరలో అమలులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలు గాంధీలు కారు..

పెద్దబజార్: రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలు గాంధీలు కారని జహంగీర్‌లని ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. నిజామాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఫిరోజ్ జహంగీర్ మనవడైన రాహుల్‌గాంధీకి గాంధీపేరు ఎట్లా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. గాంధీల పేర్లు పెట్టుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎమర్జెన్సీ సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సెక్యూలర్ పదాన్ని రాజ్యాంగంలో ఎందుకు చేర్చాల్సి వచ్చిందో కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పాలన్నారు. బీజేపీ ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిందన్నారు. కానీ ఏనాడు రిజర్వేషన్లను తొలగించలేదన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, న్యాలం రాజు పాల్గొన్నారు.



సాలూరలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

## కాంగ్రెస్‌తోనే దేశ సమగ్రాభివృద్ధి

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

బోధన్‌రూరల్, మే 7: కాంగ్రెస్‌తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెగడాపల్లి, సాలూర తదితర గ్రామాల్లో కార్నర్ సమావేశాలు, భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల జూటా మాటలు నమ్మవద్దన్నారు. ఎంపీగా ఉన్న అర్వింద్ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హయాంలో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ సంకెళ్లను తెరవడం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి హయాంలోనే నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం జరగడం ఖాయమన్నారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరోసారి రైతులను మోసం చేసే విధంగా ప్రకటనలు చేశారని పేర్కొన్నారు. తనాఖా పెట్టిన ఆస్తులను వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద విడిపించేందుకు ఫ్యాక్టరీల కోసం సీఎం 43కోట్ల రూపాయలు విడుదల చేశారని పేర్కొన్నారు. పెగడాపల్లి కార్నర్ సమావేశానికి, సాలూర బహిరంగ సభకు మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మానాల మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### నేటి సీఎం రోడ్‌షోను విజయవంతం చేయాలి..

ఆర్మూర్‌రూరల్: ఆర్మూర్ పట్టణంలో బుధవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షోను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పీఆర్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల నిజామాబాద్‌లో నిర్వహించిన అమిత్ షా సభలో బీజేపీ నిజస్వరూపం బయటపడిందన్నారు. ఒక వైపు ఎంపీ అర్వింద్ చక్కెర కర్మాగారాలు ప్రారంభిస్తామని చెబుతుండగా, సహకార రంగంలో ప్రారంభిస్తామని అమిత్‌షా చెప్పడంతో ఈ విషయం తేటతెల్లమైందన్నారు. సమావేశంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, ఎంపీపీ పస్క నర్సయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కోలుకోలేని విధ్వంసం

ముప్కాల్: నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ భవిష్యత్‌లో కోలుకోలేని విధ్వంసం సృష్టించిందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం బాల్కొండ, ముప్కాల్ మండలాల కేంద్రాల్లో నిర్వహించిన కార్నర్ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జీ సునీల్ కుమార్, మండల అధ్యక్షుడు మగ్గిడిముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ ఎంపీ అభ్యర్థి టి.జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి జక్రాన్‌పల్లిలో జరిగిన సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. గుత్ప లిఫ్ట్, 21ప్యాకేజీ పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ పంటకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎం.సాయిరెడ్డి, ఎంపీటీసీ పాల్గొన్నారు.



- నూతన కలెక్టరేట్‌లో వసతులు కరువు
- పార్కింగ్‌కు షెడ్లు లేక వాహనదారుల ఇబ్బందులు
- ఎండలోనే వాహనాలు
- పట్టించుకోని అధికారులు

## మండుటెండలో వాహనాలు

నిజామాబాద్ అర్బన్, మే 7: కోట్లాది రూపాయలతో ప్రజలకు అన్ని రకాల సేవలు ఒకే దగ్గర అందాలని నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్ వద్ద సరైన వసతులు లేక ఉద్యోగులు, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ కోసం సరైన వసతులు లేకపోగా వాహనాలన్నీ ఎండలోనే పెట్టవల్సి ఉండటంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి సైతం సరైన వసతులు లేకపోగా వాహనదారులకు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికారులకు సమస్యలు చెప్పుకుంటే అవి పరిష్కారం అవుతాయని వచ్చే ప్రజలు కార్యాలయాల్లోకి వెళ్లకముందే పోలీసు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా నామినేషన్లు, విత్‌డ్రాలు, స్క్రుటిని జరిగిన సమయాల్లో తనిఖీల పేరుతో పోలీసులు ఉద్యోగులను, కలెక్టరేట్‌కు వచ్చేవారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. నిత్యం ఎండలో వాహనాలను పెడుతుండటంతో వాహనాలు చెడిపోతున్నాయని ఇతర జిల్లాలో ఉద్యోగుల వాహనాల కోసం షెడ్‌లు ఏర్పాటు చేయగా ఇక్కడ మాత్రం షెడ్‌లు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కలెక్టరేట్ ఉద్యోగులు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వాహనాల కోసం షెడ్‌లు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.



- నూతన కలెక్టరేట్ వద్ద ఎండలో వాహనాల పార్కింగ్


నిజామాబాద్‌లో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్దన్


సమావేశానికి హాజరైన పద్మశాలీలు

# పద్మశాలీలకు పెద్దపీట వేసింది కేసీఆరే

● బీఆర్‌ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్, మే 7(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పద్మశాలీలకు అండగా ఉన్నామని, అన్నివిధాలుగా ఆదుకున్నామని బీఆర్‌ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. మంగళవారం రాత్రి నిజామాబాద్ నగరంలో పద్మశాలీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అప్పటి సీఎం కేసీఆర్ చేనేత కార్మికులను ఆదుకునేందుకు బతుకమ్మ చీరల తయారీకి సహకరించారన్నారు. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో పద్మశాలీ సంఘాల భవనాల కోసం కోట్లాది రూపాయల నిధులను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్ అందించిందన్నారు. హామీల పేరు మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చీరల తయారీని బంద్ చేసిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్ని పథకాలను అమలు చేయడం లేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కష్టాలు మొదలయ్యాయని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. కరెంట్ సక్రమంగా రాకపోవడం వల్ల పంటలు కూడా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పరిశ్రమలకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, ఎమ్మెల్సీ ఎల్వీ రమణ, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, నగర పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గజ్జె టి వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎనగందుల మురళి, గుండయ్య, సత్యపాల్, పులగాం హన్మాండ్లు, యాదగిరి, ధర్మపురి పాల్గొన్నారు.

## ‘రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది’

సదాశివనగర్, మే 7: కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల భాగయ్య అన్నారు. మంగళవారం పద్మాజీవాడి ఎక్స్‌రోడ్డులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల నరేంద్రమోదీ ప్రధానిగా ఉండి దేశ ప్రజలకు చేసిందేమి లేదని గతంలో ఇందిరాగాంధీ అందించిన ఇందిరమ్మ ఇళ్ళు, పేదలకు భూములు, ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందే తప్ప నరేంద్రమోదీ చేసింది ఏమి లేదని దళితులంతా ఏకమై బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవిన్, బాలరాజు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మద్దెల భాగయ్య



పొతంగల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్

## బీజేపీ మత రాజకీయాలను ఓటుతో ఎండగట్టాలి : సురేష్ షెట్కార్

కోటగిరి,మే7: బీజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నం చేస్తుందని, ఈ ఎన్నికలలో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ పేర్కొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. పదేళ్ల పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. జహీరాబాద్ ఎంపీగా పని చేసిన బీబీపాటిల్ బిజినెస్ పాటిల్‌గా వ్యవహరించారన్నారు. బోధన్, బీదర్ రైల్వే లైన్ తాను సర్వే చేయించినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాజెక్టు విషయంలో బీబీపాటిల్ ఏ మాత్రం స్పందించకపోవడంతో ప్రజల ఆశయాలు నెరవేరకుండాపోయ్యాయన్నారు. తనను ఆశీర్వదిస్తే బోధన్, బీదర్ రైల్వే లైన్‌తో పాటు మద్నూర్, రుద్రూర్ ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి, నాయకులు హెగ్డోలి శంకర్, వీరేశం, పవన్, సునీల్ కుమార్, సాయరెడ్డి, గిర్ని రాజు, తదితరులు పాల్గొన్నారు.





కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాధర్

## ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పిస్తాం

నిజాంసాగర్, మే 7: ఉపాధి హామీ పథకం కింద బుధవారం నుంచి కూలీలకు పనులు కల్పిస్తామని ఎంపీడీవో గంగాధర్‌తెలిపారు. మంగళవారం నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు డబ్బులు రాలేవని, కూలీలు పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. హుటా హుటీన ఎంపీడీవో గంగాధర్, ఏపీవో శ్రీనివాస్ చేరుకుని కూలీలతో మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రావాల్సిన డబ్బులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో బుధవారం నుంచి ఉపాధి పనులు ప్రారంభం అవుతాయని, ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో చేరాలని ఆయన తెలిపారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎస్టీ సెల్ జిల్లాఉపాధ్యక్షుడు నరేష్‌రాథోడ్

## ‘గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి’

బాన్సువాడ టౌన్, మే 7: తెలంగాణలో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు నరేష్‌రాథోడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనులకు 6శాతం నుంచి 10శాతం పెంచడంపై హైకోర్టులో శ్యాంసుందర్‌రెడ్డి కేసు వేయడం జరిగిందన్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకమని దీనిపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో రూప్‌సింగ్, రవి, శంకర్‌నాయక్, చంద్రజాదవ్, రవిచవాన్, బల్‌రాంసింగ్, ప్రశాంత్, సంగ్రాం, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్

నిజామాబాద్ అర్బన్, మే 7: ఆర్మూర్ జెమ్మన్ జెట్టి గల్లీకి చెందినా ప్రసాద్ అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులపై అనుచిత వాక్యాలు చేసినందుకు ప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ చేయడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇకపై ప్రసాద్‌కు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు. తన యొక్క కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఇండియా కూటమిని గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న భూమన్న

ఆర్మూర్‌టౌన్, మే7: జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని బీడీ కార్మికులు ఇండియా కూటమిని గెలిపించాలని తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బి.భూమన్న అన్నారు. మంగళ వారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఇండియా కూటమి అభ్యర్థులకు బీడీకార్మికులు మద్దతుగా నిలిచి వారి గెలుపులో బాగస్వామ్యం కావాలని అన్నారు. జిల్లాలో రెండు లక్షల మంది, తెలంగాణ వ్యాప్తంగా కోటి 50లక్షల మంది బీడీకార్మికులు ఉన్నారని వారంత ఏకతాటిపైకి వచ్చి ఇండి యా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూర్యశివాజీ, జిల్లా కార్యదర్శి జె.గంగాధర్, సహాయకార్యదర్శి సుప్రి య, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

మెండోర, మే7: మండలంలో బుస్సాపూర్ గ్రామానికి చెందిన కొలిప్యాక్ సౌందర్య సెల్ ఫోన్ పోయిందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆది వా రం ఆర్టీసీ బస్సులో ఆర్మూర్ నుంచి తాను బుస్సాపూర్ గ్రామానికి వచ్చే సమయంలో సెల్‌ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో సీఈఐఆర్ యాప్ సహయంతో ఒకే రోజులో వెతకి బాధి తురాలి సౌందర్య సెల్‌ఫోన్ అప్పగించారు.పోలీసులకు బాధితురాలు ప్రత్యేక కృత జ్ఞతలు తెలి పారు.ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు భగభగ.. విద్యుత్ మీటర్లు గిరగిరా

● రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. వాటికి పోటీగా పరుగులు పెడుతున్న విద్యుత్ వినియోగం ● సగానికి పడిపోయిన గృహజ్యోతి పథకం లబ్ధిదారుల సంఖ్య

కమ్మర్‌పల్లి, మే 7: ఎండలు రోజురోజుకు పెరుగు తున్న ఉష్ణోగ్రతలు ఉదయం 9 గంటలకే ఉక్కపోతలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. దీంతో పది ,పదకొండు దాటితే ఇండ్ల నుంచి బయటకు రాలేక ఇంటిపట్టునే ఉంటున్నారు. 40 డిగ్రీలుదాటి కొన్ని చోట్ల 50 చేరువలో ఎండలు దంచి కొడుతున్నాయి. సాయంత్రం 5 వరకు కూడ ఇంటి నుంచి బయటకురా క ఏమి తోచక టీవీలతో కాలక్షేపంతో పాటు చల్లదనం కోసం ఏసీలు, కూలర్లకు అతుక్కుపోతున్నారు. దీంతో మార్చి చివరి వారం నుంచే విద్యుత్ వినియోగం రోజు రోజుకు పెరుగుతువస్తోంది. ఇళ్లలో కరెంటు మీటర్లు గిర గిరా తిరుగుతున్నాయి. ఎండలు మండుతున్న వేళ విద్యుత్ వినియోగం పెరుగుతున్నప్పటికి విద్యుత్‌సరఫ రాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా సంబంధిత అధికారులు నిరంతర సరఫరాకు తగు చర్యలు తీసు కుంటుండడంతో జనాలు ఉక్కపోతల నుంచి కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఏదైనా అత్యవసర పనులు ఉండి బయటకు వెళ్లాల్సి వస్తే యుద్ధప్రాతిపా దిక పనులు ముగించుకుని ఇళ్లకు చేరిపోతున్నారు. ఉపాధికూలీలు సైతం ఉదయం ఏడు గంటలను పను లకువెల్లి 10 గంటలవరకు తిరుగు పయానమవుతు న్నారు. కాగా పాఠశాలకు సెలవులు ఉండడంతో పిల్లలు ఇంటిపట్టునే ఉంటున్నారు. వారిని ఎండల్లో తిరగనీయకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసు కుంటున్నారు.

### ● విద్యుత్ వినియోగం పెరగడంతో తగ్గనున్న 'గృహజ్యోతి' లబ్ధిదారులు

రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్‌ను గత ఫిబ్రవరి నుంచి అందిస్తున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకు న్నవారిలో కొందరికి ఈ పథకం అమలు కాలేదు. కాని తదుపరి వారి దరకాస్తులను సవరణ చేయించుకోగా దాదాపు కొంత మంది లబ్ధిదారులకు మార్చి నెలలో 'గృహజ్యోతి' పథకం వర్తించింది. కాని మార్చి చివరి వా రం నుంచి ఏప్రిల్ చివరి వరకు ఎండలు దంచి కొడు తుండడంతో బయట తిరగలేక ఇంటిపట్టునే ఉండడం, రాత్రి వేళల్లో వేడిని తట్టుకోలేక ఫ్యాన్‌లు, కూలర్లు ఏసీల వాడకం పెరిగిపోవడంతో గతనెలలో 'గృహ జ్యోతి' లబ్ధిదారులు కరెంటు మీటర్లు గిరగిర తిరగ డంతో 200 యూనిట్లు దాటిపోవడంతో 'గృహజ్యోతి' పథకానికి అనర్హులుగా మారుతున్నారు. కమ్మర్‌పల్లిలో గృహవిద్యుత్ వినియోగదారులు 6071 ఉండగా గత నెల 3269 మంది వినియోగదారులు 'గృహజ్యోతి' పథ కాలని అర్హులయ్యారు. వీరికి రూ.12లక్షల39వేల4ల విలువగల ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందించింది.



ఎండలకు అధికలోడ్‌తో గిర్రున తిరుగుతున్న విద్యుత్ మీటర్

ఈ నెల మీటర్ల గిరగిరతో అందులో సగానికి పైగా లబ్ధిదారులు ఈ పథకాన్ని అనర్హులుగా మారవచ్చని సంబంధితశాఖ అధికారులుంటున్నారు. గత నెల రూ.3లక్షల45 20 యూనిట్లు గృహ, వ్యవసాయ ఇతరత్ర వినియోగం కాగా గృహ అవసరాలకు రూ. 2లక్షల 11 వేల 374 యూనిట్లు విద్యుత్ వాడకం అ య్యిదని, మే నెలలో సుమారు మరో లక్షన్నర యూనిట్లు పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం తగ్గినప్పుడే వీరు తిరిగి 'గృహజ్యోతి'కానికి అర్హులవుతారు.

# విద్యుత్ వింత..పరేషాన్

- ఒకే గ్రామానికి రెండు వైపులా విద్యుత్ సరఫరా
- ఒకే గ్రామంలో ఒక వైపున విద్యుత్ ఉంటే మరో వైపు బంద్
- అర్థం కాక అయోమయంలో ప్రజలు
- కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి సిద్ధమవుతున్న గ్రామస్థులు
- దోమకొండ సబ్ స్టేషన్ ముట్టడికి ప్రణాళికలో గ్రామస్థులు

దోమకొండ, మే 7:మండలంలోని గొట్టిముక్కుల అదో చిన్న పల్లెటూరు. అక్కడ 350 కుటుంబాలు గల గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవ నం సాగిస్తుంటారు. గత సంవత్సరాలుగా ప్రశాంతగానే ఉన్నటువంటి గ్రా మస్థులకు ఈ మధ్య ఈ వింత సమస్య వారిని వెంటాడుతోంది.ఆ సమ స్య నుంచి బయట పడేందుకు దోమకొండలోని సబ్‌స్టేషన్ ముట్టడితో పా టు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయుటకు గ్రామస్థులు సిద్ధమదు తున్నారు. ఆ గ్రామానికి గతంలో నుంచి దోమకొండ సబ్‌స్టేషన్ నుంచి వి ద్యుత్ సప్లయ్ ఉండేది. అయితే గత రెండు నెలల క్రితం సంగమేశ్వర్ గ్రామంలోని సబ్‌స్టేషన్ నుంచి స్థంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ గొట్టిముక్కుల వరకు తీసుకువచ్చి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ కుడా ఏర్పా టు చేసి గత 15 రోజుల నుంచి విద్యుత్ సప్లయ్‌ను నూతనంగా ప్రారం భించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ సంగమేశ్వర్ గ్రామం నుంచే వచ్చే విద్యుత్ హనుమాన్ ఆలయం నుంచి, ముదాం గల్లీ, ఎస్సీ కాలనీల వరకు బిగించారు. మిగాతా నూతన కాలనీతో పాటు వివిధ కాలనీల్లో దో మకొండ సబ్‌స్టేషన్ నుంచి సప్లయ్‌ని కొనసాగిస్తున్నారు. వచ్చే వరి కోత ల సిజన్‌లో కూడా గ్రామంలో విద్యుత్ ఇలాగే సప్లై కొనసాగితే హార్వేస్టర్ చేసే సమయంలో రైతులు, డ్రైవర్లు విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవ కాశాలు ఉన్నాయి. కాబట్టి ఎలాంటి నష్టం జరగకముందే ఉన్నాతాధికారు లు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. లేదంటే సమస్య ప రిష్కరం కోసం జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం ఇవ్వడానికి గ్రామస్థు లు సిద్ధమవుతున్నారు.

### ● గ్రామంలో సగం ఊరు విద్యుత్ ఉంటే.. సగం ఊరికి విద్యుత్ బంద్

గ్రామంలో ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ముదాం గల్లీ, ఎస్సీ కాలనీలో విద్యుత్ బంద్ చేస్తున్నారు. అంటే 150 కు


గొట్టిముక్కుల గ్రామ ముఖచిత్రం ప్రధాన రోడ్డు ఇదే..


నూతనంగా బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ ఇదే..

టుంబాలకు విద్యుత్ బంద్ చేస్తే మిగాతా కాలనీల్లో విద్యుత్ సప్లయ్ ఉం టుంది. హనుమాన్ ఆలయం పక్కనే ఒక వైపు విద్యుత్ ఉంటే మరో ప క్కన విద్యుత్ ఉండటం లేదు. సంగమేశ్వర్ నుంచి వచ్చే విద్యుత్ ప్రతి రో జు ఉదయం గంట పాటు బంద్ చేస్తున్నారు. ఇందేంటని గొట్టిముక్కుల గ్రామస్తులు అడిగితే సంగమేశ్వర్‌లో ఉదయం నాలా నీటి కోసం ట్యాంక్ ల నుంచి వచ్చే పైపులకు మోటర్‌లను పెడుతున్నారనే ఆలోచనతో విద్యు త్ బంద్ చేయడం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే సంగమేశ్వర్‌లో బంద్ చేయడానికి గొట్టిముక్కులకు ప్రత్యేకంగా ఐండిల్ ఏర్పాటు చేసి వేర్వేరుగా లైన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని గొట్టిముక్కు ల గ్రామస్థులు కొరుతున్నారు.

### ● ఇబ్బందులు పడుతున్న రైతులు

వ్యవసాయ బావుల వద్ద ఎదైన రిపేర్‌లు ఉన్న సమయంలో విద్యుత్ ఎల్‌సీ తీసుకోవాలంటే దోమకొండ, సంగమేశ్వర్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌ల ను సంప్రదించ వలసి వస్తుందని రెండు చోట్ల ఎల్‌సీ ఇస్తేనే తామ పను లు చేసుకోవడానికి ఆవకాశం ఉంటుందని రైతులు ఆవేదన చెందుతున్నా రు. సంగమేశ్వర్ సబ్‌స్టేషన్‌లో ప్రభుత్వ ఫోన్ నంబర్ సైతం అందుబా టులో లేదని గ్రామస్తులు చెపుతున్నారు. గతంలో లాగానే తమ మొత్తం గ్రామానికి దోమకొండ నుంచి విద్యుత్ సప్లయ్ వచ్చేలా అధికారులు చర్య లు తీసుకోవాలని, లేదా పూర్తి స్థాయిలో సంగమేశ్వర్ గ్రామం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సప్లై ఇచ్చేవిధంగా చూసి, సంగమేశ్వర్‌కు, గొట్టిముక్కుల కు వేర్వేరుగా ఐండిల్ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కొరుతున్నారు. రై తులు తమ వ్యవసాయ బావుల వద్ద మరమ్మతులు చేయాలంటే రెండు వైపుల నుంచి ఎల్‌సీ తప్పనిసరి కానీ రెండు సబ్ స్టేషన్‌లలో ఒక్కసారి ఎల్‌సీ ఇవ్వడం కుదరడం లేదు ఎందుకంటే దోమకొండలో ఎల్‌సీ ఇస్తే సంగమేశ్వర్ సబ్‌స్టేషన్‌లో ఫోన్ కలువదు. అలా రైతులు ఇబ్బందులు ప డుతున్నారు. ఒకవేళ ఒకవైపు నుంచి ఎల్‌సీ వస్తే మరోవైపు నుంచి న్యూ టల్ సప్లై గ్రామంలోని అంతట సప్లై కావడంతో మరమ్మతులు చేయడా నికి వీలు కావడం లేదు. కాబట్టి గతంలో ఉన్నట్లే తమ గ్రామానికి దోమ కొండ నుంచే లైన్ కలపాలని గ్రామస్థులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

### త్వరితగతిన విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

గొట్టిముక్కుల గ్రామానికి దోమకొండ నుంచి సప్లై ఉన్నపుడు కరంట్ మంచిగా ఉండే.ప్రస్తుతం దోమకొం డ, సంగమేశ్వర్ సబ్‌స్టేషన్‌ల నుంచి కరంట్ రావడం వలన ఎక్కడి కరంట్ బంద్ ఉందో, ఎక్కడి కరంట్ చాలు ఉందో తెలియడం లేదు. ఎదైనా వ్యవసాయ పని నిమిత్తం ఎల్‌సీ తీసుకోవాలంటే రెండు సబ్‌స్టేషన్ లలో ఎల్‌సీ తీసుకోవాలసిన పరిస్థితి నెలకొంది. సంగమేశ్వర్ సబ్‌స్టేషన్‌లో ల్యాండ్ నంబర్ అందుబాటులో లేదు.రెండు వైపులా నుంచి విద్యుత్ రావడం వలన చాలా మంది ఇండ్లలో బుగ్గలు తక్కువ వెలుతురు, ఫ్యాన్‌లు తిరగడం లేదు. ఒక వైపు విద్యుత్ బంద్ ఉన్నప్పటికీ మరో వైపు న్యూటల్ సప్లై వస్తుంది. టీవీలు సైతం వస్తుపోతున్నాయి. తెలియని వారికి చాలా ఇబ్బందులు వస్తున్నాయి.జిల్లా అధికారులు స్పందించి స మస్య పరిష్కరించాలి.

-జి. హన్మంత్‌రావు, గొట్టిముక్కుల గ్రామస్థుడు

### సంగమేశ్వర్‌కు ప్రత్యేక హ్యాండిల్ పెట్టాలి

ప్రతి రోజు ఉదయం కరంట్ పోవడం వలన ఇబ్బందులు ఎదుర్కోంటున్నాం. గొట్టిముక్కుల గ్రామానికి ఉ దయం పూట కరంట్ తీసేయవలసిన అవసరం లేదు. సంగమేశ్వర్‌లో ఉదయం గంట పాటు తీయవలసి వ స్తే సపరేటు ఐండిల్ బిగించి తమ గ్రామానికి విద్యుత్ బంద్ కాకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలి. ఒక వైపున విద్యుత్ బంద్ ఉన్నప్పటకీ మరో వైపు సప్లై ఉండే స్థంభాలకు న్యూటల్ సప్లై కావడం వలన ఒక వక్తికి విద్యుత్ షాక్ సైతం గురయ్యడు.అప్రమత్తతతో ప్రమాదం నుంచి బయట పడ్డాడు.గ్రామా నికి ఎదో ఒక వైపు నుంచి విద్యుత్ సప్లై ఇచ్చే విధంగా చూడాలి.అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి.త

-రాయిపల్లి రాజిరెడ్డి గొట్టిముక్కుల

## ఎన్నికల సిబ్బందికి సదుపాయాలు కల్పించాలని వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నిజామాబాద్ అర్బన్, మే 7: ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్ని కల పోలింగ్ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్‌లు మంగళవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మం తుకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో రికార్డు స్థాయిలో ఎండలు ఉండటం వల్ల పోలింగ్ బూత్‌లలో కూలర్లు ఏర్పాటు చేయాలని, డిస్ట్రిబ్యూ షన్ సెంటర్లలో కూడా ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది వారి స్వస్థలాలకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేయాలని, చల్లని నీరు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్‌లో పనిచేసే సిబ్బందికి భోజన సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశామని వచ్చే పార్ల మెంట్ ఎన్నికలను కూడా విజయవంతంగా పూర్తి చేసేందుకు పీఆర్‌టీయూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని కావున పోలింగ్ సిబ్బందికి సరైన వసతులు కల్పించాలని కోరారు.

## డిచ్‌పల్లిలో వాహనాల తనిఖీలు


డిచ్‌పల్లిలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

డిచ్‌పల్లి, మే 7:మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఫ్లైయింగ్ స్కాడ్ టీం సభ్యులు ముమ్మరంగా వాహ నాలు తనిఖీలు చేపట్టారు. పలు వాహనాల కారు డిక్కిలను తెరిచి ఫ్లా యింగ్ స్కాడ్ అధికారులు రాజేశ్ కుమార్, ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు.

## క్రీడల్లో రాణిస్తే విజయం తథ్యం


సాఫ్ట్‌బాల్ శిక్షణలో పాల్గొంటున్న క్రీడాకారులు వీరే..

డిచ్‌పల్లి, మే 7: క్రీడకారులు వేసవి శిక్షణ శిబిరం క్రమ శిక్షణ తో సద్వినియోగం చేసుకుంటే విజయం తథ్యమని జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ముత్తెన్న అన్నారు. మంగళవారం మండలంలోని మిట్టపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కొనసాగుతున్న వేసవి సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. క్రీడకారులు జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి మంచి ఫలితాలు రాబట్టడం అభినందనీయమన్నారు. సాఫ్ట్‌బాల్ క్రీడల్లో మెళుకువలు నేర్చుకొని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనలన్నారు. ఈ సందర్భంగా క్రీడకారులకు క్రీడ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కబ్బడీ కోచ్ ప్రశాంత్, సురేశ్, సాఫ్ట్‌బాల్ శిబిరం కోచ్ మర్కంటి గంగా మోహన్, జిల్లా కోచ్ అనికేత్, సీనియర్ క్రీడాకారుడు సెంథిల్, అంజలి, గంగాధర్, వినయ్, సాయిలు, పాల్గొన్నారు.

## 'ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు'

పెద్దబజార్, మే 7: ప్రజల్లో విద్వేశాలను ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం నగరంలోని అర్సపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎమర్జె న్సీని మించిన నియంతృత పోకడాలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజా స్వామ్యం లౌకిక విలువలమీద దాడి చేస్తున్నారని అన్నారు. మతాల పేరుతో, దేవుడి పేరుతో ప్రజల దృష్టిని మారుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుజాత, సిర్పలింగం, కటారి రాములు, నర్సయ్య, సూరి, మహేష్, గోవర్ధన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

## చిరిగిన ఫ్లెక్సీలతో పొంచి ఉన్న ప్రమాదం

● ఈదురుగాలులకు ఏ వాహనదారుడిపై పడుతుందోనని భయం


ఆర్మూర్‌లో ఓ భవంతిపై చిరిగిన భారీ ఫ్లెక్సీ

ఆర్మూర్‌టౌన్, మే7: మున్సిపల్ పరిధిలోని పలు చోట్ల భవంతులపై ఏర్పా టు చేసిన భారీ ఫ్లెక్సీలతో ప్రమాదం పొంచి ఉంది. ప్రధాన రోడ్డులోని భవం తులపై ఆకర్షణగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఇటీవల వీచిన ఈదురుగాలులతో ఫ్లెక్సీలు చిరిగిపోయి ఉండగా మున్సిపల్ అధికారులు వాటిని తొలగించాలి లేదా నోటీసులు జారీ చేయాలి.కానీచిరిగిన ఫ్లెక్సీలను పట్టించుకోకుండా అలా గే వదిలివేశారు. ఇటీవల చిరిగిన ఫ్లెక్సీ ఈదురుగాలులకు ఎగిరివచ్చి ప్రధా నరోడ్డుపై వెళ్తున్న ఓవాహనదారుడిపై పడింది. అప్రమత్తమైన ఆ వాహన దారుడికి ప్రమాదవశాత్తు ఎలాంటి సంఘటన జరగలేదు.ఇప్పటి కైనా మున్సిపల్‌అధికారులు చిరిగినఫ్లెక్సీలనుతొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## కొనసాగుతున్న డిగ్రీ కళాశాలల తనిఖీలు


బోధన్ ఉషోదయ డిగ్రీ కళాశాలలో తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లిమే 7: 2024-25 విద్యాసంవత్సరానికి అనుమతుల తనిఖీల్లో భా గంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో అనుబంధ కళాశాలలు కొనసా గుతున్న మేధా డిగ్రీ(నవీపేట),ఉషోదయ(బోధన్),జీడీసీ(బోధన్), విజయ సాయి(బోధన్),ఎస్వీ(బోధన్) ఉషోదయ మహిళ (బోధన్), ఇందూ రు (బోధన్),ఎమ్ఐఎమ్ఎస్(బోధన్)ఇందూరు (బోధన్) డిగ్రీ కళాశా లలను మంగళవారం తెలంగాణ వర్సిటీ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. యూజీసీ, ఉన్నత విద్యా మండలి, తెలం గాణ విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు ఈతనిఖీలు నిర్వహిస్తున్నమని, ప్రతీ కళాశాలలో ఉన్న వసతులపై తనిఖీలు చేస్తున్నట్లు చంద్రశేఖర్ పేర్కొ న్నారు. జాయింట్ డైరెక్టర్ అతిఖ్ సుల్తాన గోరి, ప్రొ. ఆరతి, లావణ్య, రాంబా బు,ఆంనేయులు, పాల్గొన్నారు.

# పసుపు బోర్డుపై స్పష్టత ఇవ్వాలి

● రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి

నందిపేట, మే7: గత ఎంపీ ఎన్నికల్లో బాండ్ పేపర్ అడ్డుపెట్టుకొని పసుపుబోర్డు ఏర్పాటు చేస్తానని రైతులను నమ్మబలికి ఎంపీగా గెలిచిన ధర్మపురి అర్వింద్ పసుపుబోర్డు ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నందిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేఇన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పంట నష్టం జరిగితే కేంద్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తే రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి నష్టపరిహారం విడుదల చేసి రైతుల పక్షాన నిలిచిందని తెలిపారు. ఎంపీ అర్వింద్ రెచ్చగొట్టే వ్యా ఖ్యాలు చేసి ఓట్లు రాబట్టాలని చూస్తున్నారని, ఇక నుంచి ఆటలు సాగ వని, అన్వేష్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం స్వామినాథన్ సిఫా రసు కమిటీ పేరిట మద్దతు ధర ఇవ్వడంలేదని, ఆ కమిటీ సిఫారసు మేరకు 2800పై చిలుకు మద్దతు ధర ఇవ్వాల్సి ఉండగా కేవలం 2200పై చిలుకు మాత్రమే ఇస్తుందన్నారు. దీంతో ఒక్కో రైతుకు క్వింటాలుకు 600పైన నష్టపోవాల్సి వస్తుందని సీడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు వైగంగాధర్, నిఖిల్, దమ్మా యి శ్రీనివాస్, ఎర్రం పోశెట్టి, మాన్పూర్ భూమేష్, కన్నె సాగర్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.



నందిపేటలో మాట్లాడుతున్న రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు

## బీభత్సం సృష్టించిన ప్రచార బెలూన్లు

సుభాష్‌నగర్, మే 7: ఈదురు గాలులకు వివిధ పార్టీలకు చెందిన ప్రచార బెలూన్‌లు బీభత్సం సృష్టించాయి. మంగళవారం నగరంలో సాయంత్రం భారీగా ఈదురు గాలులు వీచాయి. దీంతో ప్రచారం కోసం ఏర్పాటు చేసిన వివిధ పార్టీలకు సంబంధించిన బెలూన్‌లు కిందపడి విద్యుత్ తీగలపై పడ్డాయి. దీంతో కొద్దిసేపు విద్యుత్ సరఫ రాకు అంతరాయం ఏర్పడింది. నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో ఓ పార్టీకి చెందిన బెలూన్, వినాయక్‌నగర్‌లో మరో పార్టీకి చెందిన బెలూన్‌లు విద్యుత్ తీగలకు తగిలాయి.


విద్యుత్ తీగలపై ప్రచార బెలూన్

## పార్లమెంట్ ఎన్నికలపై అధికారుల సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో లింగం

మోపాల్, మే 7: ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో లింగం అధికారు లకు ఆదేశించారు. మంగళవారం మోపాల్ మండల పరిషత్ కార్యాల యంలో అధికారులతో ఎంపీడీవో లింగం ప్రత్యేక సమావేశం జరిపారు. ఈ సమావేశంలో పోలింగ్ బూత్‌ల వద్ద నీటివసతి, వీల్‌చైర్‌లు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. సమావే శంలో తహశీల్దార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలు, సిబ్బందికి అందజేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

బోధన్‌రూరల్,మే7: ఆంధ్రజ్యోతి దినపత్రికలో సోమవారం "బోధన్ డివిజన్‌లో భానడి భగభగ. పీహెచ్‌సీలకే పరిమితమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు" బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో కనిపించని వైనం" అనే కథనానికి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా బోధన్ ఆర్టీసీ బస్టాండ్‌లో మంగళవారం ప్రజలకు, ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రికార్డులను తనిఖీ చేస్తున్నామని, ఇండెంట్ పెట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎవరెవరు తీసుకెళ్లారు, ఏం చేశారు,. ప్రజలకు అందించారా లేదా అనే అంశంపై పూర్తి విచారణ చేపడుతున్నామన్నారు. ప్రజలు వేసవిలో అనవసరంగా తిరగవద్దని, అత్యవసర పనులు ఉంటే మాత్రమే బయటకు రావాలన్నారు. ఎండ వల్ల వడదెబ్బత తగిలే ప్రమాదముందని, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శ్రీనివాస్, సూపరిండెంట్ నిర్మల, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత సమాజాన్ని కేసీఆర్ మోసం చేశాడు


సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య

పెద్దబజార్, మే 7: బీఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయడంతో పాటు సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి దళిత సమాజాన్ని కేసీఆర్ మోసం చేశాడని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు. గతంలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని అవమానించడంతో పాటు రాజ్యాంగాన్ని మారుస్తానన్న బీజేపీ అభ్యర్థి ఓటమికి మాలలంతా విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలన్న మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాల జేఏసీ నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీధర్‌రావు, మోహన్‌రావు, నీరడి రవి, దేవేందర్, సూర్యకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్, మే 7:దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల హైదరాబాద్‌లో ప్రవేశం పొందాలనుకునే అనాథలు, ఇతర నిరాశ్రయులైన పిల్లలు, బాల గృహాల పిల్లలు, అక్రమ రవాణాకు గురైన పిల్లలు దరఖాస్తులు చేసుకోవచ్చని మహిళా శిశుసంక్షేమ, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి రసూల్‌బీ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు సుభాష్‌నగర్ అయ్యప్ప గుడి వద్ద గల బాలసదన్‌లో దరఖాస్తులను ఈనెల 15లోపు సమర్పించాలని ఆమె తెలిపారు. కుల, పదవ తరగతి, ఆదాయ, వికలాంగ సర్టిఫికెట్లను ఇతర స్టడీ సర్టిఫికెట్లను దరఖాస్తుతో జత చేయాలని ఆమె తెలిపారు.

## పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణానికి భూమిపూజ

నవీపేట,మే7: మండలంలోని నాడాపూర్‌లో మంగళవారం మెగా పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణానికి పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు, అడ్వకేట్ సాయికృష్ణా రెడ్డి భూమిపూజ నిర్వహించారు. పీఎస్ఎస్ఎం వ్యవస్థాపకులు జగద్గురు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రీజీ ఆశయ సాధనలో భాగంగా ఈ ధ్యాన మందిరాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పిరమిడ్ ధ్యాన మందిరంలో ధ్యానం చేయడం వల్ల అనేక రుగ్మతలు నయం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బినోల సోసైటీ మాజీ చైర్మన్ కిషోర్ రావు, సందీప్ రావు, ఇందిరా, భాస్కర్ రావు, లక్ష్మణ్, దయానంద్ తదితరులున్నారు.


నాడాపూర్‌లో భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

## అన్ని హంగులు ఉన్నా.. మున్సిపాలిటీకి నోచుకోని డిచ్‌పల్లి

డిచ్‌పల్లి, మే 7: డిచ్‌పల్లి మండల కేంద్రాన్ని అన్ని హంగులు ఉన్న మున్సి పాలిటీగా నోచుకోవడం లేదు. ప్రతి సారి ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీల ప్రతినిధులు మున్సిపాలిటీగా చేస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకుంటారన్న విమర్శ ఉంది. డిచ్‌పల్లి మండల కేంద్రంలో సుమారు 25వేలకు పైగా జనభా కలిగి ఉందని అధికారులే చెబుతు న్నారు. డిచ్‌పల్లిలో తెలంగాణ యూనివర్సిటీతో పాటు, ఏడో పోలీస్ బెటాలియన్, రైల్వే స్టేషన్, క్రిస్టియన్ మెడికల్ కళాశాలలు ఉండటం, రాకపోకాలకు అనువుగా 44వజాతీయ రహదారితో పాటు మండల కేంద్రంలో 100పడకల ఆస్పత్రి, ఉన్న మున్సిపాలిటీగా నోచుకో వడం లేదు. డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, సిరి కొండ మండల నుంచి పలు గ్రామాల ప్రజలు, పనుల నిమిత్తం డిచ్‌పల్లిలోనే స్థిరనివా సాలు ఏ ర్పాటు చేసుకుంటున్నారు. తెలంగాణ విశ్వ విద్యా లయం, ఏడో పోలీస్ పటాలము ఉన్నా యి ఇక్కడ పని చేసే ఉద్యోగులు ఇతర జిల్లాల నుంచి రాకపో కలు డిచ్‌పల్లికి సాగిస్తుంటారు. కానీ డిచ్ పల్లి రైల్వే స్టేషన్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆగడం లేదు. నియోజకవర్గానికి ముఖ్యపట్టణంగా డిచ్‌పల్లి కొనసాగుతున్న మున్సిపాలిటీగా చేయడంలో నిర్లక్ష్యం కొనసాగుతుంది.గతబీఆర్ఎస్ ప్రభుత్వ హ యంలో మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ గత శాసన సభ ఎన్నికల్లో గెలిపిస్తే డిచ్‌పల్లిని మున్సిపాలిటీ గా చేస్తానని హామీ ఇచ్చారు. కానీఆయన ఓటమితో ఆ హామీ పక్కదారిపట్టింది. గత పాలకులు ఇచ్చిన హామీ ని ప్రస్తుత ఎమ్మెల్యే కొనసాగిస్తారో లేదోవేచి చూడాలి మరి. డిచ్‌పల్లి ని మున్సిపాలిటీ గా చేయాలని రో జు రోజుకు డిమాండ్లు అధికమవుతు న్నాయి. ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వదృష్టికి తీసుకెళ్లాలని మండల వాసులు కోరుతున్నారు.


డిచ్‌పల్లిలో సెంట్రల్ లైటింగ్


టీయూ పరిపాలన భవనం


డిచ్‌పల్లి రైల్వే స్టేషన్



సీఎంసీ హస్పిటల్

## ఉపాధిహామీ కూలీలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

● బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి

రుద్రూరు, మే 7 : ఉపాధిహామీ కూలీలకు మా ప్రభుత్వం అండగా ఉంటుందని బాన్సువాడ కాం గ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మంగళవారం రుద్రూరులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యల ను అడిగి తెలుసుకు న్నారు. కూలీలకు నీటి సౌకర్యం, టెంట్‌ను ఏర్పాటు చేయాలని పీడీ సాయాగౌడ్‌తో రవీందర్‌రెడ్డి ఫోన్‌లో ఉపాధిహామీ కూలీల ముందు మాట్లాడారు. వెంటనే కూలీలకు చల్లటి తాగునీరు, టెంట్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. అదే విధంగా కాలువల్లో పూడికతీతను కూడా చేపట్టాలని కోరారు. వెంటనే సౌకర్యాలు కల్పిస్తామని పీడీ సాయాగౌడ్ హామీనిచ్చారు. కూలీలు మండు టెండల్లో కష్టం చేస్తున్న గిట్టు బాటు కావడం లేదని రవీందర్‌రెడ్డికి వివరించారు. కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే కూలి రేట్లు రూ.400 పెంచడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షే మం కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ యేనని ఏనుగు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. అందు కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారం లో రుద్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, మండల అధ్య క్షుడు తోట అరుణ్‌కు మార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఏనుగు రవీందర్‌రెడ్డి

## అబ్కారీ అధికారుల పర్యవేక్షణ కరువు

రెంజల్,మే7: మండలంలోని అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న అబ్కారీ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతో పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మద్యం మాఫియాను పెంచి పోషిస్తున్న అబ్కారీ అధికారులు ఇకనైనా నిద్రమత్తు వీడి గ్రామాలలోని బెల్ట్ షాపులపై దాడులు జరిపి వాటిని నియంత్రించాలని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న అధికార యంత్రాంగం ఏం చేస్తున్నారని మద్యం వ్యాపారులు సిండికేటుగా మారి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఒక్కో క్వాటర్ బాటిల్‌పైన 10రూపాయల నుండి 20వరకు అదనంగా వసూలు చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించడం వల్ల గొడవలు జరుగుతున్నాయని గ్రామీణ యువకులు అధిక సంఖ్యలో మద్యానికి బానిసలై చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. గ్రామాలలో రాత్రి 7దాటితే మహిళలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైన సంబంధిత అధికారులు నిద్రమత్తు వీడి బెల్ట్ షాపులపై దాడులు చేసి వాటిని నియంత్రించాలని మండల ప్రజలు వాపోతున్నారు.

## 'కార్మికుల హక్కులను కాలరాశారు'


మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

పెద్దబజార్, మే 7: దేశ స్వతంత్రానికి ముందు తర్వాత కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్నహక్కులను కాలరాశారని సీఐటీయూ జిల్లాకార్యదర్శి నూర్జహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు అన్నారు. మంగళవారం నగరంలోని బీడీ ప్యాకింగ్ సెంటర్లలో బీడీ కార్మికులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలన్నారు. బీజేపీ పది సంవత్సరాల కాలంలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలంటూ మోసం చేసిందన్నారు. బీడీ పరిశ్రమను కొల్లగొట్టి కోప్టా చట్టాన్ని తీసుకువచ్చి బీడీ కార్మికులకు పని లేకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయాగౌడ్, సాయిలు, మహ్మద్, మోహన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

ఖిల్లా, మే 7: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగనెవార్ ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 5 గంటల నుండి సీఎం రేవంత్‌రెడ్డి పట్టణంలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో వాహనదారులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ రూట్లను దారిమళ్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూలాంగ్ చౌరస్తా నుండి నగరంలోనికి వచ్చే వాహనదారులు ఆర్ఆర్ చౌరస్తా, వర్నిచౌరస్తా, బోధన్ బస్టాండ్, గాంధీ చౌక్ వరకు వెళ్లవచ్చని తెలిపారు. కంఠేశ్వర్ వైపు నుండి వచ్చే వాహనదారులు ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వేస్టేషన్, ఫ్లైఓవర్ నుండి బస్టేండ్‌కు వెళ్లవచ్చు. బోధన్ వైపు నుండి వచ్చే వారు అర్సాపల్లి రైల్వేగేటు మీదుగా కొత్త కలెక్టరేట్ వైపు నుండి ఖానాపూర్ ఎక్స్‌రోడ్, దుబ్బ చౌరస్తా, శివాజీచౌరస్తా, ఫ్లైఓవర్, ఆర్టీసీ బస్టాండ్ వరకు చేరుకోవాలి. హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు కంఠేశ్వర్ బైపాస్ నుండి కొత్త కలెక్టరేట్, ఖానాపూర్ ఎక్స్‌రోడ్, దుబ్బ చౌరస్తా, శివాజీచౌరస్తా, ఫ్లైఓవర్, ఆర్టీసీ బస్టాండ్ వరకు, ఆర్మూర్‌వైపు నుండి వచ్చే వారు కంఠేశ్వర్ బైపాస్ నుండి కలెక్టరేట్, ఖానాపూర్ ఎక్స్‌రోడ్, శివాజీచౌరస్తా, బస్టాండ్‌కు చేరుకోవచ్చు. బాన్సువాడ నుంచి వచ్చేవారు వర్నిచౌరస్తా, ఖిల్లా చౌరస్తా, బోధన్ బస్టాండ్, అర్సాపల్లి రైల్వేగేట్ మీదుగా కలెక్టరేట్, దుబ్బ, బస్టాండ్‌కు చేరుకోవచ్చునని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## జన్నేపల్లి వాగులో పడి వృద్ధురాలి ఆత్మహత్య

నవీపేట,మే7: మండలంలోని జన్నేపల్లి వాగులో పడి జిట్టవేణి అబ్బాయి(62)అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ యాదగిరి గౌడ్ తెలిపారు. సోమవారం ఉదయం ఇంట్లో నుండి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి చేరుకోలేదని, మంగళవారం సాయంత్రం ఆమె మృతదేహం జన్నేపల్లి వాగులో లభ్యమైందని ఎస్ఐ తెలిపారు. మృతురాలికి గత కొంతకాలంగా మానసిక స్థితి బాగాలేదని, ఆమెకు భర్త వెంకన్న, ఓ కుమారుడు ఉన్నారని, భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలు మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిందని ఎస్ఐ పేర్కొన్నారు.

## 10న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ఖిల్లా, మే 7:ప్రతీ మూడు నెలలకొక సారి నిర్వహించే జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 10న శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సిఈవో బి.ఉషా తెలిపారు. ఈ సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావ్ అధ్యక్షతన ఉదయం 10.30గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావ్, ప్రభుత్వ సలహదారులు మహ్మద్‌అలీ షబ్బీర్, రాజ్యసభ సభ్యులు కేఆర్. సురేష్‌రెడ్డి, పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అర్వింద్, జహిరాబాద్ ఎంపీ బీబీ.పాటిల్, వీరితోపాటు పలువురు చైర్మన్లు హాజరవుతున్నాట్లు తెలిపారు.సమావేశానికి సంబంధిత శాఖల జిల్లాఅధికారులు, సభ్యులుసకాలంలో హాజరుకావాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఏర్గట్ల, మే 7: మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో ఎస్సెస్సీ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇస్మాయిల్ అనే పూర్వ విద్యార్థికి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా మెరుగైన వైద్యం కోసం మంగళవారం తాళ్ల రాంపూర్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ హోప్ ఫౌండేషన్ ద్వారా బాధితుడికి 31వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లరాంపూర్‌లోని పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణ చర్యలు


స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మోస్రా,మే7: మండల కేంద్రంలోని 9వ వార్డులో ఎండకాలం నీటి కొరత ఉన్నందున గ్రామస్థుల నీటి సమస్యలు పరిష్కరిచేందుకు ఎస్‌డీఎఫ్ నిధులతో కొత్త బోరు వేయుటకు స్థలాన్ని పరిశీలించినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్, పంచాయతీ సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## డిచ్‌పల్లిలో కేసీఆర్‌కు స్వాగతం పలికిన భారాస శ్రేణులు



డిచ్‌పల్లిలో కేసీఆర్ కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

డిచ్‌పల్లి,మే7:పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ పర్యటన ముగించుకొని కామారెడ్డికి బయలుదేరిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి మంగళవారం డిచ్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు.బస్సుపైపూలు చల్లి తమ అభిమానం చాటుకున్నారు.ఈసందర్భంగా కేసీఆర్ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయనవెంట ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురే శ్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. కేసీఆర్ స్వాగతం పలికేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## ఎన్నికల కేంద్రాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు

మోస్రా,మే7: మండల కేంద్రంతో పాటు గోవూర్, చింతకుంట, తిమ్మాపూర్, చే నెంబర్ తండా గ్రామాల్లోని ఎన్నికల కేంద్రాలలో మంగళవారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 14సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో దొంగ ఓట్లు వంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారని తహసీల్దార్ మారుతీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

రెంజల్,మే7: రెంజల్ మండల కేంద్రానికి చెందిన లావణ్య(36)అనే మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన లావణ్య తన భర్త అప్పుడప్పుడు మందలించడంతో సోమవారం రోజున మధ్యాహ్నం 3గంటలకు ఇంటి నుండి వెళ్లి క్షణికావేశంలో రెంజల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## భారీ ఈదురు గాలులు

నవీపేట,మే7: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం భారీ ఈదురు గాలులు వీచాయి. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండగా సాయంత్రానికి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు జరిగి భారీ ఈదురు గాలులు వీచాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు మామిడి తోటలలో మామిడికాయలు నేలరాలాయి. ఇళ్లపైన కప్పిన పాలిథిన్ కవర్లు సైతం గాలికి ఎగిరిపోయాయి.

## ఘనంగా అల్లూరి సీతారామ జయంతి

సిరికొండ, మే 7: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ వేరువేరుగా అల్లూరి సీతారామ రాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు విగ్రహానికి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బి.గంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటనగా పోరాటం నిర్వహించి మన్యం వీరునిగా వెలుగొందారని అన్నారు. ఆయన కన్న కలలు పూర్తి కావాలంటే మరో స్వాతంత్ర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. హిందుత్వం పేరుతో ప్రధానమంత్రి మోదీ ప్రజలను విభజించి పాలిస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసి పరోక్షంగా రిజర్వేషన్లు ఎత్తేస్తున్నారని అన్నారు. బీజేపీ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రామకృష్ణ, రమేష్ ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఆయన కన్న కలల సాధన కోసం పోరాడుతామన్నారు.


నినాదాలు చేస్తున్నసీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు

## చికెన్ ధరలు

| రకం | లైవ్ | విత్‌స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| సుగుణ (కిలో) | రూ.140 | రూ.270 | రూ. 290 |
| వెన్‌కాబ్(కిలో) | రూ.145 | రూ.275 | రూ. 295 |

## బంగారం ధరలు

| బిస్కెట్ (10 గ్రా.) | ఆర్నమెంట్(10 గ్రా.) | వెండి(10 గ్రా.) |
|---|---|---|
| రూ.71,500 | రూ.66,000 | రూ.845 |

## సినిమా గైడ్ నిజామాబాద్

**పీవీఆర్ మల్టీప్లెక్స్..**
- స్క్రీన్-1 : ఆ ఒక్కటి అడక్కు (1.35, 7.45)
  : టిల్లు స్క్వేర్ (4.30)
  : బాక్ (10.40)
- స్క్రీన్-2 : ద పాల్ గాయ్ (ఇంగ్లీష్) (11.00, 1.50, 7.20, 10.10)
  : గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (4.40)
- స్క్రీన్-3 : ప్రసన్నవదనం (1.10, 4.15, 10.10)
  : శబరి (7.20)
- స్క్రీన్-4 : ప్రసన్నవదనం (1.10, 7.20)
  : మంజుమ్మల్ బాయ్స్ (4.20, 10.30)

**ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..**
- స్క్రీన్-1 : ఆ ఒక్కటి అడక్కు (10.50, 1.45, 4.40, 7.35, 10.30)
- స్క్రీన్-2 : బాక్ (10.40)
  : ప్రసన్నవదనం (1.40, 10.30)
  : మంజుమ్మల్ బాయ్స్ (4.45, 7.40)
- స్క్రీన్-3 : బాక్ (1.45, 4.35, 7.30, 10.30)

- దేవి : టిల్లు స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)
- లలితమహోల్ : వకీల్ సాబ్ (11.15, 2.15, 6.15 9.15)
- నటరాజ్ : బాక్ (11.15, 2.15, 6.15 9.15)
- విజయ్ : ఆ ఒక్కటి అడక్కు (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్